క్లుప్తంగా

ఆర్థికసాయం



అరుణ్‌కు నగదు అందజేస్తున్న నవీన్

ఏటూరునాగారం : మండలంలోని బూటారం గ్రామానికి చెందిన పోయం అరుణ్ గాయపడగా వైద్యఖర్చుల కోసం నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం రూ.4వేల సాయం అందజేశారు. గజ్జల సుమన్, కోడెం మురళి, నరేష్, నవీన్, కిరణ్ తదితరులు ఉన్నారు.

నూతన కమిటీలకు శిక్షణ



వాజేడు : నూతనంగా ఎన్నికైన గ్రామ సమాఖ్య సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని ఇందిరా క్రాంతి పథం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన శిక్షణలో సీఆర్పీలు నజీమా, పావని, సెర్ప్ సిబ్బంది అవగాహన కల్పించారు. సామాజిక అంశాలు, బ్యాంకు రుణాలు, జీవనోపాధి తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. అనంతరం వారికి ఆర్థిక అక్షరాస్యతపై మండల కోఆర్డినేటర్ మాధురి అవగాహన కల్పించారు.

ఉద్యోగ విరమణ సహజం

ములుగు రూరల్ : ఉద్యోగికి విరమణ సహజమని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య అన్నారు. బుధవారం మండలంలోని రాయినిగూడెం ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న అల్లెం నారాయణ ఉద్యోగ విరమణ పొందడంతో ఆయనను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు దేవేందర్, నవీన్, స్వామి, రాజు, రవి, రాజు లక్కి, పూర్ణ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ అందజేత



ఫోన్ అందజేస్తున్న ఎస్సై కమలాకర్

గోవిందరావుపేట : మండలంలోని ఎల్‌బీనగర్ గ్రామానికి చెందిన బొగ్గుల రవి మూడు నెలల క్రితం గోవిందరావుపేట సమీపంలో ఫోన్ పోగొట్టుకున్నాడు. వెంటనే పస్రా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై కమలాకర్ సీఈఐఆర్ పోర్టల్ ఆపరేటర్ రతన్ సింగ్ సాయంతో పోగొట్టుకున్న ఫోన్‌ను కనిపెట్టి రికవరీ చేసి బుధవారం బాధితుడికి అందజేశారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే పోలీస్ స్టేషన్‌లో సంప్రదిస్తే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించవచ్చని ఎస్సై తెలిపారు.

'సర్వేలో అధికారుల నిర్లక్ష్యం'

వెంకటాపురం(కె) : మండలంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షుడు యాసం రాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో అధికారులు అవకతవకలకు పాల్పడ్డారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఇసాక్, కాంత, నాగమణి తదితరులు ఉన్నారు.

పండ్ల పంపిణీ

ములుగు రూరల్ : అనారోగ్యంతో మృతిచెందిన రమణ కుమార్ జ్ఞాపకార్థం ములుగు ప్రభుత్వ ఆస్పత్రిలో అతడి తల్లిదండ్రులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బుధవారం ఈ కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్‌లు హాజరై అన్నదానం, పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కుమారుడి జన్మదినం సందర్భంగా తల్లిదండ్రులు రోగులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేయడం గొప్ప విషయమని అన్నారు.

మండల కమిటీ ఎన్నిక



టేకుమట్ల : బ్యాండు వాయిద్య కళాకారుల మండల కమిటీని బుధవారం జిల్లా అధ్యక్షుడు ఓనపాకల కుమార్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పల్లెబోయిన సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆకినపల్లి మహేందర్, ఉపాధ్యక్షుడిగా సందాని, కార్యదర్శిగా సంగి నరేష్, సలహాదారుగా మైనోద్దీన్, కోశాధికారిగా బోయిని మధుకర్, గౌరవ అధ్యక్షుడిగా మదార్‌సాబ్, కార్యవర్గ సభ్యులుగా దుర్గాప్రసాద్, నర్సయ్య, రమేష్, సంపత్, దేవేందర్, ఐలయ్య, సారయ్య, కరుణాకర్, లింగయ్యను ఎన్నుకున్నారు.

ముంపుపై ముందస్తు ప్రణాళిక



ముంపు ప్రదేశంలో ఏర్పాటు చేసిన ఎత్తైన విద్యుత్ స్తంభాలు



వరద నీటిలో మునిగిన విద్యుత్ స్తంభం(ఫైల్)

ఆయా పంచాయతీల సిబ్బందిని అప్రమత్తం చేసిన జిల్లా అధికారులు

- ముంపు ప్రదేశాల్లో ఎత్తైన విద్యుత్ స్తంభాల ఏర్పాటు
- వరదల్లోనూ నిరంతర విద్యుత్
- 30 గ్రామాలకు తప్పనున్న సమస్య



పేరూరు, కృష్ణాపురం మధ్య ముంపునకు గురైన బ్రిడ్జి (ఫైల్)

వాజేడు : వర్షాలు, వరదల ముంపుపై జిల్లా స్థాయి అధికారులు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం. అలాగే మండల స్థాయి అధికారులతో పాటు గ్రామపంచాయతీల సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు తెలుస్తోంది. వానాకాలం ప్రారంభం అయిన ఇంత వరకు భారీ వర్షం పడలేదు. అయితే ఏ క్షణంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉంటుందని, అందుకు జిల్లా నుంచి మండల, గ్రామ స్థాయి వరకు అధికారులను సిద్ధం చేసినట్లు సమాచారం. వర్షాలు భారీ స్థాయిలో కురిస్తే వరదలు వచ్చే అవకాశం ఉండటంతో గ్రామ స్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా అందుబాటులో ప్రజలకు చేరువగా ఉండాలను ఆదేశించారు. ఇప్పటికే మండల ప్రత్యేకాధికారులతో కూడా ముందస్తు ప్రణాళికలో భాగంగా సమావేశాలు నిర్వహించి సన్నద్ధం చేశారు. గతంలో వచ్చిన వరదల దృష్ట్యా అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నారు. వరదలు వస్తే ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు సకాలంలో పునరావాస కేంద్రాలకు తరలించడానికి సన్నద్ధంగా ఉండేలా అధికారులు సిద్ధమవుతున్నారు. ఏ సమయంలో గోదావరి వరదలు వచ్చినా, వర్షాలు భారీగా కురిసి వాగులు, వంకలు పొంగి ప్రమాదకరంగా మారినా అందుకు తగిన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని ఇప్పటికే మండల స్థాయి అధికారులను జిల్లాస్థాయి అధికారులు ఆదేశించినట్లు సమాచారం.

నిరంతరాయంగా విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు

గోదావరి ముంపు ప్రదేశాల్లో విద్యుత్ సిబ్బంది ఇప్పటికే ఎత్తైన విద్యుత్ స్తంభాలు వేశారు. ప్రతీ ఏటా గోదావరి ఉప్పొంగితే వాజేడు నుంచి చీకుపల్లి, గుమ్మడి దొడ్డి గ్రామాల మధ్య విద్యుత్ స్తంభాలు నీట మునిగి పోయేవి. దీంతో వాజేడుకు అవతలి వైపు ఉన్న 30 గ్రామాలకు వర్షాలు, వరదలు తగ్గే వరకు విద్యుత్ సరఫరా ఉండదు. దీంతో ఆయా గ్రామాల ప్రజలకు నిత్యావసరాల పాటు తాగునీటి సమస్య, విద్యుత్ సరఫరా లేక చిమ్మ చీకట్లలో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ సమస్యను అధిగమించేందుకు విద్యుత్ శాఖాధికారులు ముంపు ప్రదేశాల్లో ఎత్తైన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. వాజేడు అవతల ఉన్న 30 గ్రామాలకు ఏ స్థాయిలో గోదావరి వరదలు వచ్చినా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండదు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

- పస్రా సీఐ రవీందర్



ములుపు వద్ద స్టిక్కర్లు ఏర్పాటు చేస్తున్న పోలీసులు

ఎస్ఎస్‌తాడ్వాయి : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పస్రా సీఐ రవీందర్ తెలిపారు. బుధవారం తాడ్వాయి-పస్రా రోడ్డు మార్గంలో మలుపుల వద్ద తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, పస్రా సీఐ రవీందర్ సిబ్బందితో రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేశారు. పస్రా–తాడ్వాయి మార్గంలో అనేక మూలమలుపులు ఉండడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా నివారించేందుకు స్టిక్కర్లను ఏర్పాటు చేశారు. జలగలంచ బ్రిడ్జి వాగు వద్ద వరద మళ్లింపునకు నిర్మిస్తున్న సైడ్ వాల్‌ను సీఐ రవీందర్ పరిశీలించారు. మండల తోగు, జలగలంచ గూడెంలోని గొత్తికోయలకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ రవీందర్ మాట్లాడుతూ..వర్షాల కారణంగా రోడ్లపై చెట్లు పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



వైద్య పరీక్షలు చేస్తున్న సుమలత

ఏటూరునాగారం : సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సుమలత అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఆచార్యనగర్‌ను సిబ్బందితో కలిసి పరిశీలించారు. వైద్యశిబిరంలో రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటి ఆవరణలో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. దోమలు వృద్ధి చెందడం వల్ల డెంగీ, మలేరియా వంటి వ్యాధుల బారిన పడే అవకాశం ఉందన్నారు. నీటి నిల్వ ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్, దోమల నివారణ స్ప్రే చేయించారు. అనంతరం ఇంటింటి ఫీవర్ సర్వే చేపట్టారు. కార్యక్రమంలో ఎస్‌యూఓ నర్సింహరావు, సూపర్‌వైజర్ ఖలీల్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పశువులు తరలిస్తున్న వాహనం పట్టివేత



పశువులను తరలిస్తున్న డీసీఎం

వెంకటాపురం(కె) : అక్రమంగా పశువులను తరలిస్తున్న డీసీఎంను పోలీసులు పట్టుకున్న సంఘటన బుధవారం జరిగింది. ఎస్సై రాజ్‌కుమార్ తెలిపిన కథనం ప్రకారం.. ఏటూరునాగారం చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కూరగాయల ట్రేలతో డీసీఎం వ్యాన్ కనిపించిందని తెలిపారు. వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో ఒడిశా రాష్ట్రం నవరంగపూర్ నుంచి అనుమతి లేకుండా 28 పశువులను తరలిస్తున్నారని వివరించారు. పశువలను తరలిస్తున్న వాహనంతో పాటు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లాకు చెందిన రమేశ్, ఒడిశాకు చెందిన హరికృష్ణ, హైదరాబాద్‌కు చెందిన రామకృష్ణలపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

నిర్మాణాలు త్వరగా పూర్తిచేసుకోవాలి



జగ్గన్నపేటలో మాట్లాడుతున్న సూర్య

ములుగు రూరల్ : ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్య కోరారు. బుధవారం జగ్గన్నపేటలో గ్రామస్తులతో సమావేశమై మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం దేవాదాయ శాఖ నుంచి నిధులు కేటాయించిందని అన్నారు. గ్రామంలో రోడ్లు, డ్రెయినేజీ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల అధ్యక్షుడు చాంద్‌పాషా, నూనెటి శ్యాం, భిక్షపతి, భరత్‌కుమార్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌తోనే ఇందిరమ్మ ఇళ్లు సాధ్యం'

టేకుమట్ల : కాంగ్రెస్‌తోనే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు సాధ్యమని ఆపార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని అంకుషాపూర్, ఆరెపల్లి, బండపల్లి, ఎంపేడు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారులతో కలిసి భూమి పూజ చేసి ముగ్గు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు పక్కా ఇళ్లను నిర్మించడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం ఇంటికో డబుల్ బెడ్రూం ఇస్తామని మోసం చేసిందన్నారు. ప్రస్తుతం ప్రజా పాలనే లక్ష్యంగా ప్రతీ పేదకి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడం ప్రభుత్వ ధ్యేయమన్నారు. లబ్ధిదారులు దళారుల మాటలు నమ్మొద్దన్నారు.

విద్యార్థులపై శ్రద్ధ వహించాలి

మల్హర్ : మండలంలోని కొయ్యూర్ ఎమ్మార్సీలో ఎంఈఓ లక్ష్మణ్ బాబు ఆధ్వర్యంలో బుధవారం మండల స్థాయి ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్ని పాఠశాల హెచ్‌ఎంలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రధానోపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. విద్యార్థులపై శ్రద్ధ వహించాలని ప్రతి విద్యార్థికి యూనిఫాం, పుస్తకాలు, నోట్ బుక్స్, నాణ్యమైన మధ్యాహ్న భోజనము అందించాలన్నారు. వర్షాకాలంలో పాఠశాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం టి.సుదర్శనం, సీహెచ్ తిరుపతి, పీజీ హెచ్‌ఎంలు నర్సింగరావు, తిరుపతి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పూర్ణ చంద్రరావు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ భవాని, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధిని ఓర్వలేక తప్పుడు ప్రచారం



ములుగు రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న బానోత్ రవిచందర్

సాక్షి నెట్‌వర్క్ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్‌పై ఓ పత్రికలో వచ్చిన అసత్య కథనాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఖండించారు. బుధవారం కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ బానోత్ రవిచందర్, గోవిందరావుపేట మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, ఏటూరునాగారం బ్లాక్ అధ్యక్షుడు వెంకన్న, మండల అధ్యక్షుడు చిటమట రఘు వేర్వేరుగా సమావేశాలు నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు తమ ఉనికి కోల్పోతామనే భయంతో తప్పుడు ప్రచారాలకు తెరలేపుతున్నారని మండిపడ్డారు. ఆ రెండు పార్టీ నాయకులు చిల్లర రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు. ఆయా సమావేశాల్లో మండల, జిల్లా నియోజక వర్గ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్యాంబాబు

ములుగు రూరల్ : ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి శ్యాంబాబు కోరారు. బుధవారం మండలంలోని మదనపల్లిలో జరిగిన సమవేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చేసిన పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ, సామాజిక పోరాటాలతో సాధించిన విజయాలను వివరించారు. అనంతరం మదనపల్లి గ్రామ కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జన్ను రాజు, ఉపాధ్యక్షుడిగా బల్గూరి కళ్యాణ్, ప్రధాన కార్యదర్శిగా వికాస్‌రాజ్, సహాయ కార్యదర్శిగా రాజు, గౌరవ అధ్యక్షుడిగా మహేందర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాజన్న, కార్తీక్, సిద్దు, అభిషేక్, జోగేంద్ర, భాస్కర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం



వాజేడు: కేజీబీవీలో విద్యార్థినులను పరీక్షిస్తున్న వైద్యాధికారి మధుకర్



మంగపేట: చుంచుపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పరీక్షలు చేస్తున్న యమున



మంగపేట: తిమ్మంపేటలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు



వెంకటాపురం(కె): విద్యార్థినులకు వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్లు, సిబ్బంది



వాజేడు: పేరూరులో విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి రాహిల్

వెంకటాపురం(కె) : పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటామని వైద్యాధికారి జ్యోతి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిరుతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం విద్యార్థులకు సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలని అన్నారు. పరిసరాల శుభ్రత, వ్యక్తిగత శుభ్రత పాటించడంతోనే సీజనల్ వ్యాధులు బారిన పడకుండా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు పవన్ కళ్యాణ్, మనోహర్, సిబ్బంది యాకమ్మ, సత్యనారాయణ, రామలక్ష్మి, రాఘవులు, మోహన్ తదితరులు ఉన్నారు.

ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు వైద్యపరీక్షలు

మంగపేట : మండలంలోని చుంచుపల్లి ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పీహెచ్‌సీ వైద్యాధికారి యమున ఆధ్వర్యంలో విద్యార్థినులకు బుధవారం వైద్యపరీక్షలు నిర్వహించి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కలెక్టర్, జిల్లా వైద్యాధికారి గోపాల్‌రావు ఆదేశాల మేరకు ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. భోజనం చేసే ముందు చేసిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న వెంటనే పీహెచ్‌సీకి తీసుకురావాలని ఆశ్రమ పాఠశాల వార్డెన్, ప్రిన్సిపాల్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వీ పద్మ, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, ఆశ కార్యకర్తలు నాగమణి, నవ్యరాణితో పాటు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన బాలుర వసతి గృహంలో..

మండలంలోని తిమ్మంపేట గిరిజన బాలుర హాస్టల్‌లో మంగపేట పీహెచ్‌సీ వైద్యాధికారి సోమఅఖిల, తిమ్మంపేట పల్లె దవాఖాన వైద్యాధికారి చందా మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని పరిసరాలు, కిచెన్ షెడ్ పరిసరాలు, విద్యార్థుల కోసం చేసిన వండిన అన్నం, కూరలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో 68 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. జ్వరంతో బాధపడుతున్న విద్యార్థికి మందులను అందజేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ పద్మ, సత్యమ్మ, ఆశ కార్యకర్తలు రజిత, సమ్మక్క పాల్గొన్నారు.

హాస్టళ్ల పరిశీలన

వాజేడు : మండల పరిధిలోని కేజీబీవీ, శ్రీరామ్‌నగర్ ఆశ్రమ హాస్టళ్లను బుధవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వైద్యులు మధుకర్, రాహిల్, యోషిత పరిశీలించారు. వంటలను, వంటగదిని పరిశీలించిన పలు సూచనలు ఇచ్చారు. విద్యార్థినులను పరీక్షించి మందులు అందజేశారు. సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వేణుగోపాల్ కృష్ణ, కోటిరెడ్డి, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

గంజాయి ముఠా అరెస్ట్

- 3.135 కేజీల గంజాయి స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న సీఐ నరేష్‌కుమార్

భూపాలపల్లి అర్బన్: గంజాయి అక్రమ రవాణా, అమ్మకానికి పాల్పడుతున్న ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన వివరాలు వెల్లడించారు. భూపాలపల్లి పోలీస్, టాస్క్‌ఫోర్స్ సంయుక్తంగా తనిఖీ నిర్వహించి నలుగురు నిందితులను బాంబులగడ్డ శివారులో రియల్ ఎస్టేట్‌లో మంగళవారం పట్టుకోగా ఒకరు పరారైనట్లు తెలిపారు. భూపాలపల్లి పట్టణంలోని కృష్ణకాలనీ, కాశీంపల్లి గ్రామాలకు చెందిన దేవర కిషోర్, కీసర పవన్, తుటి విజయ్, సాయి ప్రకాశ్‌లను అరెస్ట్ చేయగా మోకిడి అజయ్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితుల వద్ద రూ.1.56 లక్షల విలువగల 3.135 కిలోల గంజాయి, 4 మొబైల్ ఫోన్లు, 2 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. విచారణలో నిందితులు ఒడిశా నుంచి గంజాయి తీసుకొచ్చి భూపాలపల్లి పరిసరాల్లో విక్రయించే ప్రయత్నం చేస్తున్నట్లు ఒప్పుకున్నారని తెలిపారు. దీంతో కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి, పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సమావేశంలో సీసీఎస్ సీఐ వెంకట్, ఎస్సైలు సాంబమూర్తి, రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో కాడెడ్ల మృతి



కన్నాయిగూడెం : మండలంలోని సర్వాయి గ్రామ పంచాయతీ పరిధిలోని చిట్యాల గ్రామ రైతులకు చెందిన కాడెడ్లు బుధవారం విద్యుదాఘాతంతో మృతిచెందాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. సోడె నారాయణ, రాకేష్‌కు చెందిన కాడెడ్లు రోజు మాదిరిగా మేతకు వెళ్లాయి. గ్రామంలో గల బీఎస్ఎన్ఎల్ టవర్ చుట్టూ వేసిన ఇనుప కంచెకు తగిలాయి. ఈ క్రమంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఒక్కో ఎద్దు విలువ సుమారు రూ.60వేలు ఉంటుందని రోదిస్తూ తెలిపారు. కాడెద్దులు మృతిచెందడంతో కాలం నెత్తిమీద ఉండి అరక లేక రైతులు గొల్లుమంటున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.